




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 5 | జూన్ | 2024 | పేజీలు : 3


# ఫుల్ జోష్‌లో...

# హస్తం...

# కారు బేజారు..

- బాలరాముడి వైపే మహబూబాబాద్ ఓటర్లు
- 349165 ఓట్ల మెజార్టీతో గెలుపు
- 612774 ఓట్లు సాధించిన బలరాం నాయక్
- 263609 ఓట్లకే పరిమితమైన బీఆర్ఎస్
- 110444 ఓట్లతో పెరిగిన బీజేపీ బలం
- అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే తగ్గిన ఓట్లు
- బలరాం నాయక్‌కు పెరిగిన మెజార్టీ
- ఇల్లందులో 59359 ఓట్ల అధిక్యతలో కాంగ్రెస్ అభ్యర్థి
- ప్రతి రౌండ్ లో బలరాముడిదే హవా...!

**ఇల్లందు, జూన్ 4, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, ఆ పార్టీ బలం భారీగానే పెరిగిందనే చెప్పొచ్చు. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం హావాలో కారు బేజారు అయింది. మహబూబాబాద్ ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి బలరాముడి వైపే మొగ్గు చూపారు. పార్లమెంట్ పరిధిలో పోలైన ఓట్లలో పోలిక బలరాం నాయక్ కు 612774 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 263609 ఓట్లు రావడంతో 349165 ఓట్ల భారీ మెజార్టీతో బలరాం నాయక్ ఘన విజయం సాధించారు. ప్రతి రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధిక్యత కనబరుచుతూ రావడం జరిగింది. దీంతో రెండు రౌండ్లు పూర్తికాకముందే బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవిత కౌంటింగ్ సెంటర్ నుండి వెనుతిరిగారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 219569 ఓట్లకు 174425 ఓట్లు పోల్ కావడంతో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 109171 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని బానోత్ హరిప్రియ నాయక్ కు 51682 ఓట్లు రాగా,

మిగతా 2 లో..





# మహబూబాబాద్ గడ్డపై...

నా విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తల కష్టం....
సమిష్టి కృషి వల్ల నాకు భారీ మెజారిటీ వచ్చింది....
ఎంపీ పోరిక బలరాం నాయక్

# కాంగ్రెస్ జెండా...

**భద్రాచలం, జూన్ 4, ప్రజా జ్యోతి.**

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. గెలుపు ఏకపక్షం అని తెలిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ కౌంటింగ్ ఏజెంట్ తో కలిసి బయటికి వచ్చి విజయ్ చిహ్నం చూపిస్తూ, తన విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తలకు కష్టం అని, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమిష్టి కృషితోనే ఈరోజు ఈ భారీ మెజార్టీ సాధ్యమైందని అని ఆయన అన్నారు. గెలుపు సంబరాలలో ఎంపీ బలరాం నాయక్తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, మహమ్మద్ జిందా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము ,కిసాన్ సెల్ నాయకులు దర్శి సాంబశివరావు, తాండ్ర నరసింహారావు, ఐఎన్టియుసి నాయకులు రాగం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు భూక్య రంగ ,ఎండీ నవాబ్, షబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీడీపీలో జోష్ నింపిన ఆంధ్ర ఫలితాలు

– కూటమి గెలుపుతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు..



**భద్రాచలం,జూన్ 4,ప్రజా జ్యోతి**

అన్ని సర్వేలను తలకిందులు చేస్తూ ఆంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది. గత నెల 13వ తారీకు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి అఖండ విజయాన్ని సాధించి అధికార వైసీపీని మట్టి కరిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేయడంతో భద్రాచలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు భవిష్యత్తుకి ఓటు వేశారని అందులో భాగంగానే కూటమి ఎవరు ఊహించని అద్భుత విజయాన్ని సాధించిందని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖున తెలుగువారి ఆత్మగౌరానికి ప్రత్యేకగా నిలిచిన నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంతో పాటు కేంద్రంలో కూడా కీలక భూమిక పోషించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల సైకో పాలనకు చరమగీతం పాడెందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి రాజకీయ ఎత్తుగడలో భాగంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఐక్యంగా పనిచేసే తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టారని ఈ విజయంతో ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా సంబరాలు జరుపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ చెట్టపాక మండల తెలుగుదేశం నాయకులు మువ్వ శ్రీనివాస్ భద్రాచలం తెలుగుదేశ శ్రేణులు పాల్గొన్నారు.



## బలరాం నాయక్ గెలుపు పై హర్షం

**పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి**



**బూర్గంపాడు, జూన్ 4, ప్రజాజ్యోతి**

మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రతి ఒక్కటి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన కొనియాడారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు ఇంతటి మెజార్టీ ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలన ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

# ఫుల్ జోష్‌లో... హస్తం





(మొదటి పేజీ తరువాయి)

కోరంకు 57309 ఓట్ల మెజారిటీ వచ్చింది. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో 225097 ఓట్లకు గాను 158813 ఓట్లు పోల్ కాగా, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు 92957 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 33598 ఓట్లు రావడంతో 59359 ఓట్ల మెజార్టీ బలరాం నాయక్ వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలిస్తే ఓటింగ్ తగ్గినప్పటికీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మెజార్టీ పెరిగింది. అంతేకాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ 51862 ఓట్లు సాధించగా, పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కేవలం 33598 ఓట్లకే పరిమితమైంది. ముఖ్యంగా గత అసెంబ్లీ, 2019 పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి భారీగానే ఓట్లను సాధించడం జరిగింది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో అప్పటి బిజెపి అభ్యర్థికి 25487 ఓట్లు రాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ నుండి బిజెపి అభ్యర్థికి 2546 ఓట్లు వచ్చాయి. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు ఊహించిన విధంగా 110444 ఓట్లను ఆ పార్టీ అభ్యర్థి సీతారాం నాయక్ సాధించడం విశేషం. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని మహబూబాబాద్, ఇల్లందు, పినపాక, నర్సంపేట, డోర్నకల్, ములుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండడం, భద్రాచలం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు విజయం సాధించగా, రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరకుండానే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సమావేశాల్లో పాల్గొనడం జరిగింది. తదనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధిష్టానం మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో తుమ్మల రాజకీయ చతురత నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు భారీ మెజార్టీ రావడం జరిగిందని ఇల్లందులో జోరుగా చర్చ జరుగుతుంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ లో అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 462109 ఓట్లు, అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు 315446 ఓట్లు రావడంతో 146663 ఓట్లతో కవిత విజయం సాధించడం జరిగింది. గత ఎన్నికల కంటే ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు 349165 ఓట్ల మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చిన మెజార్టీ కంటే బిఆర్ఎస్ అభ్యర్థినికి వచ్చిన ఓట్లు తక్కువగా ఉండడం గమనార్హం. ఇదే తరహాలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 57309 ఓట్ల మెజార్టీ రాగా, బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి భానోత్ హరిప్రియ కు 51862 ఓట్లు వచ్చాయి. దీంతో మహబూబాబాద్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఓటు వేసి గెలిపించినందుకు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ వెంటే ఆంధ్రప్రదేశ్ ఓటర్లు

- టీడీపీ విజయం పట్ల సంబురాలు





**ఇల్లందు, జూన్ 4, ప్రజాజ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓటర్లు తెలుగు దేశం పార్టీ వెంటే ఉన్నారని టిడిపి ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందావత్ రమేష్ బాబులు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో టిడిపి భారీ విజయం సాధించడంతో టిడిపి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాబోయే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమితో కలిసి సుమారుగా 165 సీట్లు, పార్లమెంట్ ఎన్నికల్లో 21 స్థానాల్లో ఘనవిజయం సాధించడం సంతోష కరమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం ఒక చారిత్ర కమైన విషయమని ఇందుకు తెలుగు దేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషితో పని చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడును ఏనాడైతే జగన్మోహన్ రెడ్డి అక్రమంగా జైలుకు పంపాడో, ఆనాడే తెలుగుదేశం పార్టీ విజయం ఖరారు అయిందని తెలిపారు. అదే విధంగా సంవత్సరం ముందే నారా లోకేష్ ప్రజలను కలుస్తూ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం తిరుగుతూ చేసిన పాదయాత్రకు ఈరోజు జనాలు ఫలితాన్ని అందజేశారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓట్లు చీలనివ్వకుండా తనని తాను తగ్గించుకొని తెలుగుదేశం, బిజెపి పార్టీకి మధ్య వారధిగా ఉండి ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు కృషి చేసి ఎన్డీఏ కూటమి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్ళుల ముందుకు తీసుకెళ్తారని, అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీపై కూడా సమయాన్ని కేటాయిస్తూ తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి ,కారు నర్సన్న, దగ్గుల లింగయ్య, బాబు, ఎల్లయ్య, కొబ్బరి శివ, దేవరకొండ నవీన్, శ్రీవెద్, వినీత్, నాగుల్, శ్యామ్ మాస్టర్, శ్రీకాంత్, పవన్, రాంగోపాల్, మదన్, కొండల్ రెడ్డి, జె కె జానీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ

**మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం**

**మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి**

**కొత్తగూడెం, జూన్ 4, ప్రజాజ్యోతి:**

సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలు జరిపారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాదిత మహిళలకు అండగా నిలుస్తోం దన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమాన తలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజు రోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్లు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం. అనసూర్య, ఎం. విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె. నాగమణి, బి. శాంతి, ప్రమీళ, సమ్మక్క, నిర్మల తదితరులు పాల్గొన్నారు.




## సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**బూర్గంపహాడ్, జూన్ 4, ప్రజాజ్యోతి:**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని ఖమ్మం మరియు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి బాణాసంచారాలు పేల్చి ఆనందం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ఎంపీ ఎన్నికల్లో రఘురాం బలరాం ఇద్దరు గెలవడం ఎంతో ఆనందంగా ఉందని ఆనందాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేశారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై ఎంపీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## రాబోయే రోజుల్లో టీడీపీ తెలంగాణలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది..



**బూర్గంపహాడ్, జూన్ 4, ప్రజాజ్యోతి**

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ 165 సీట్లు లో విజయం దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో బూర్గంపాడు మండలంసారపాక లో తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు ,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు నాయుడు పూరించిన శంఖారావం విజయం సాధించిందని, శబదం నెరవేరిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీలో ఉంటుందని,స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం సత్తా చాటుతామని బూర్గం పహాడ్ మండల టిడిపి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, జూన్ 4, ప్రజాజ్యోతి**

మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సిపిఐ, సిపిఎం, టిజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు, మిత్రపక్ష నాయకులు – కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీని, ఏఐసీసీ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గె, టీపీసీసీ పార్టీ బాధ్యులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు లపై నమ్మకంతో ఆర్ఆర్ఆర్ కు ఓటేసి అత్యధిక మెజారిటీ ఇచ్చిన ప్రజలకు జూలురూపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం అందరూ బాగా కృషి చేశారని నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మీ పిల్లలూ అంతే..





పిల్లల మనస్తత్వం, వ్యక్తిత్వంపై తల్లిదండ్రుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పుట్టినప్పటినుంచీ పిల్లలు వారి తల్లిదండ్రులతో గడిపే సమయం ఎక్కువ. ఈ క్రమంలో తల్లిదండ్రుల ప్రవర్తన, అలవాట్లను పిల్లలు కూడా అలవర్చుకుంటారని తాజా అధ్యయనంలో తేలింది. వాటిలో మంచి, చెడు రెండు విధాలైన అలవాట్లు ఉంటాయంటున్నారు నిపుణులు.

పిల్లలు చిన్నతనంలో నేర్చుకునే అలవాట్లు వారి జీవితాంతం కొనసాగుతాయి.

ఇంట్లోని వస్తువులు చిందర వందరగా ఉండటం, ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వంటివి చూస్తే వారికి అదే అలవాటుగా మారొచ్చు. ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచడం వల్ల పిల్లలకూ శుభ్రత అలవడుతుంది.

చాలామంది తల్లిదండ్రులు పిల్లల విజయాన్ని మార్కులతో లెక్కిస్తారు. కానీ ఇది సరైన పద్ధతి కాదు. దీనివల్ల వారిలో కోపం, నిరాశ పెరుగుతాయి. పిల్లల తెలివితేటలను మార్కులతో కొలవకుండా వారిని ఉత్తమ ఫలితాలు అందుకునేలా ప్రోత్సహించాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు గొడవపడటం, ఒకరినొకరు కొట్టుకోవడం చేయకూడదు. అమ్మానాన్నలు కారాలూ, మిరియాలూ నూరుకోవడం చూసి పిల్లలూ అలాగే తయారవుతారు. తోటి పిల్లలతో తరచూ గొడవపడే అవకాశం ఉంటుంది. అసభ్య పదజాలం నేర్చుకునే ప్రమాదమూ ఉంది. అందువల్ల పిల్లల ముందు తల్లిదండ్రులు గొడవపడకూడదు.